పేద మహిళలకు చీరెల పంపిణీ

ముషీరాబాద్, ఫిబ్రవరి 16: ముషీరాబాద్ డివిజన్ రాంనగర్ ప్రైయర్ పవర్ చర్చిలో ఆదివారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేదలకు చీరెలు పంపిణీ చేశారు. ప్రైయర్ పవర్ చర్చి వ్యవస్థాపకుడు బ్రదర్ శ్యామ్ అబ్రహం జన్మదినం సందర్భంగా పేదలకు చీరెలు, అన్నదానం జరిగింది. బీఆర్ఎస్ నాయకుడు రావులపాటి మోజస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు, కృపవరం, బ్రెనాహం, అల్విన్, ప్రవీణ్, భాస్కర్, ప్రసాద్, రూప తదితరులు పాల్గొన్నారు.


పేదలకు చీరెలు అందజేస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

దళిత చైతన్య సంఘం ఆధ్వర్యంలో..

అమీర్‌పేట్: పేద, మధ్యతరగతి వర్గాలకు అండగా దళిత చైతన్య సంఘం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని దళిత చైతన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ అన్నారు. ఈ మేరకు సంఘం ఏర్పడి 8 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం సనత్ నగర్ బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద నిరుపేద మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. తన తల్లి శాంతాబాయి చేతుల మీదుగా నవీన్ పేద మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులను ఏకం చేస్తూనే ఇతర కులాల పేదలకు అండగా ఉంటామని చెప్పారు. ఎప్పటికప్పుడు పేదల సమస్యలను తెలుసుకొని, వాటిని పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా తమ సంఘం కృషి చేస్తుందన్నారు. అంతకు ముందు బల్కంపేట ఎల్లమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు అభిషేక్, సందీప్, రత్నమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్ ఆదివారం కొమురెల్లిని సందర్శించి మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. ప్రతీ ఏటా జాతర రోజుల్లో ఆలయాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించు కోవడం దశాబ్దాల ఆనవాయితీగా కొనసాగుతున్నది. క్రమంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన పద్మారావు గౌడ్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.
– సికింద్రాబాద్

నేడు కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

సికింద్రాబాద్, ఫిబ్రవరి16: భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు పుట్టినరోజు సందర్భంగా నేడు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీతాఫల్మండి డివిజన్ కార్పొరేటర్ హేమ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఉదయం 9 గంటలకు ప్రభుత్వ మోడల్ స్కూల్ (ఫారేన్ లాంగ్వేజ్ ప్రక్కన) వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం నామల గుండులోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, ఫిబ్రవరి 16: టీఎస్ఎస్ పీడీసీఎల్ నిజాంబాద్ డివిజన్ 11కేవీ బర్కత్ పుర బస్సు డిపో, సీసీ షరాప్ లీడర్ల పరిధిలో విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా సోమవారం (నేడు) విద్యుత్ సరఫరా ఉండదని డివిజన్ ఏడీఏ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బర్కత్‌పుర బస్ డిపో పీటర్ పరిధిలోని బర్కత్ పుర బస్ డిపో, రత్నానగర్ , బీజేపీ ఆఫీస్, అరవింద్ డిగ్రీ కాలేజ్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నారు. మధ్యాహ 2.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సీసీ షరాప్ ఫీడర్ పరిధిలోని సీసీ షరప్ హాస్పిటల్, రాజేంద్రనగర్ కాలనీ, భూమన్నగల్లి, లింగంపల్లి పరిసర ప్రాంతాల్లో కరెంటు సరఫరా ఉండదు.

టీఎసీ సభ్యుడికి సన్మానం

బన్సీలాల్ పేట్, ఫిబ్రవరి 16: బీఎస్ఎన్ఎల్ సంస్థలో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా నియమితుడైన చాచానెహ్రూనగర్‌కు చెందిన కె. కృష్ణను ఆదివారం స్థానిక యూత్ అసోసియేషన్ సభ్యులు సన్మానించి, అభినందనలు తెలిపారు. నర్సింగ రావు, దుర్గేశ్, భీమ్ రావు, గోపాల్, రమేష్, సల్మాన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ ఐకాన్ రికార్డ్స్ ప్రదానోత్సవం


అవార్డులు అందుకున్న వారితో నిర్వాహకులు, అతిథులు

అమీర్ పేట్, ఫిబ్రవరి 16: ప్రముఖ సాంస్కృతిక, సామాజిక చైతన్య సంస్థ విశ్వ గురు వరల్డ్ రికార్డ్స్‌ఆధ్వర్యంలో స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డ్స్‌ప్రదానోత్సవం ఆదివారం బేగంపేట టూరిజమ్ ప్లాజాలో జరిగింది. సామాజిక, కళారంగాల్లో తమవైన సేవలు అందిస్తున్న ఎందరో నేటికీ ఎటువంటి గుర్తింపు నోచుకోకుండా ఉండిపోతున్నారని, అటువంటి వారిని గుర్తించి అవార్డులు అందించి ప్రోత్సహిస్తున్నది. ముఖ్యఅతిథిగా విశ్రాంత ఐఏఎస్ బి.లక్ష్మికాంతంతో పాటు సాలార్ జంగ్ మ్యూజియం మాజీ డైరెక్టర్ డాక్టర్ నాగేంద్రరెడ్డి, తెలంగాణ పబ్లిక్ హెల్త్ డైరెక్టరేట్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ డీఎస్ రవితేజ, రైల్వే పోలీసు డీఎస్పీ శ్రీనివాస్, డాక్టర్ ఎమ్.ఆర్. ఎస్.రాజు, కృష్ణాది శేషులు సంస్థ వ్యవస్థాపకుడు సత్యపోలు రాంబాబును అభినందించారు. అవార్డులు అందుకున్న వారిలో ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ బీవీఏ రంగారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ సురేంద్రబాబు, డాక్టర్ నందకిశోర్, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ కిశోర్ కుమార్, డాక్డర్ రంగయ్య, సామాజిక సేవా విభాగంలో చిత్తూరు జిల్లాకు చెందిన విజయ లక్ష్మి, పవర్ లిఫ్టర్ ప్రదీప్ కుమార్, విద్యా రంగం రవి చక్కా, జానపద గాయకుడు (బలగం సినిమా) నక్కా శ్రీకాంత్ ఉన్నారు.

50 మంది చిన్నారులకు బెల్టులు ప్రదానం

అమీర్‌పేట్ ఫిబ్రవరి 16: సనత్ నగర్ జెక్ కాలనీ గాంధీ పార్కులో ఈగల్ టైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న చిన్నారులకు ఆదివారం కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ జరిగింది. చిన్నారుల సామర్థ్యాన్ని తైక్వాండో జాతీయ రెఫరీ, బ్లాక్ బెల్ట్ 5వ డాన్ ఎ.కిషోర్‌కుమార్ (మాస్టర్) పరిశీలించి బెల్టులు ప్రదానం చేశారు. ఆదివారం కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ మల్లు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి డీఆర్ ఎస్ చందు టెస్ట్‌ను పర్యవేక్షించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రీన్ సిటీ ఎస్టేట్స్ అధినేత, బల్కంపేట ఎల్లమ్మ దేవాలయ పాలకం మండలి మాజీ సభ్యులు కొండరాజు సుబ్బరాజు మాట్లాడుతూ టైక్వాండో శిక్షణ కేవలం ఆత్మ రక్షణకే కాకుండా చిన్నారుల్లో సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన ఆత్మ స్థైర్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు. చిన్నారులు టైక్వాండోలో మరింత మెరుగైన శిక్షణ పొందేందుకు ఉపయోగపడే బాక్సింగ్‌స్టాండ్ పంచింగ్ స్టాండ్ కింగ్ పాడ్స్, ఫిట్నెస్ పరికరాలను కొండరాజు సుబ్బరాజు తన సొంత నిధులతో ఇక్కడి గాంధీ పార్కులో నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఫెడరేషన్ సలహాదారు అనంతరెడ్డి తో పాటు ఫెడరేషన్ ఉపాధ్యక్షులు వెంకట్ సోమ, టైక్వాండో హెడ్ కోచ్ దేవేందర్, కోచ్‌లు సిరి, గోపి, అద్వైత్ తదితరులు పాల్గొన్నారు.

బెల్టులు అందుకున్న చిన్నారులతో నిర్వాహకులు

వాలీబాల్ విజేతలకు బహుమతులు


విజేతలకు కప్పులు అందజేస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్

మారేడ్‌పల్లి/బొల్లారం, ఫిబ్రవరి 16: తెలంగాణ తొలి సీఎం కల్వకుంట చంద్రశేఖర్‌రావు పుట్టిన రోజు వేడుకలను సోమవారం కంటోన్మెంట్‌లో ఘనంగా నిర్వహించున్నట్లు బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్.శ్రీనివాస్ తెలిపారు. కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రసూల్‌పూర గన్‌బజార్‌లో వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించారు. ఆరు జట్లు పాల్గొనగా, విజేతలకు శ్రీనివాస్ బహుమతులను అందజేశారు. నేడు కేసీఆర్ జన్మదినం సందర్భంగా కంటోన్మెంట్ బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో జేబీఎస్ చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వేడుకల్లో పాల్గొన్నవల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు బీఆర్ఎస్ ప్రెసిడెంట్ కుమార్ ముదిరాజ్, వాహబ్ బాయి, అమీర్, సమీర్, అసిఫ్, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

వాసవి డ్రీమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రతినిధులు

అమీర్‌పేట్, ఫిబ్రవరి 16: సనత్ నగర్ జెక్ కాలనీ వాసవి డ్రీమ్స్ అపార్ట్మెంట్స్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఆదివారం అపార్ట్మెంట్స్ నివాసితుల సర్వ సభ్యుల సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారిగా కేఆర్కే రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఎన్నికల్లో వాసవి డ్రీమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా డీజే బాబు, ప్రధాన కార్యదర్శిగా ఎస్ రామ్మోహన్, ఉపాధ్యక్షుడిగా ఎం.సురేష్, కోశాధికారిగా టీఎస్ఆర్ ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శిగా మణికంఠ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ప్రతినిధులు మాట్లాడుతూ అపార్ట్మెంట్స్ లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అంతా కలిసి పనిచేయాలని సూచించారు.

అలరించిన కూచిపూడి ప్రదర్శన

కొండాపూర్, ఫిబ్రవరి 16: వారాంతపు సాంస్కృతిక ప్రదర్శన లో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో కూచిపూడి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శ్రీయ వర్మ మండూక శబ్దం, మరకత మణిమయను ప్రదర్శించి మెప్పించగ, లలిత ధన లక్ష్మి గొల్లపల్లి శిష్య బృం దం వినాయక కౌతం, బ్రహ్మాంజలి, జతిస్వరం, మూషిక వాహన, శ్రీ శారదాంబ, చేరి యశోదకు, స్వరజతి, గరుడ గమన, లలిత హారతి నృత్య రూపంలో ఐశ్వర్య, నిత్య, తన్మయి, భవ్య, తేజశ్రీ, హిమ వర్షిణి, సంరిత, దీక్షిత, మానస అనన్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. అన్నమాచార్యా గవర్నమెంట్ మ్యూజిక్ అండ్ డాన్స్ కాలేజీ లెక్చరర్ కాంతారావు విచ్చేసి కళాకారులను అభినందించారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

బొల్లారం, ఫిబ్రవరి 16: కలు తాగిన మైకంలో లాల్ బజార్ పెర్మల్ హాట్స్ బస్తీకి చెందిన సులోచన (60) శనివారం ఒంటి పై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన సులోచనను తిరుమలగిరి పోలీస్ స్టేషన్ ఎస్సై సంధ్య చికిత్స నిమిత్తం గాంధీ అస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారు జామున చనిపోయిందని వైద్యులు ధ్రువీకరించారు. మృతదేహానికి పోస్ట్ మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. కేసు దర్యాప్తు లో ఉంది.

శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రొఫెసర్ కాశీం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 16: శాస్త్రయ దృక్పథాన్ని పెంపొందించడంలో ఎస్ఎస్ఎఫ్‌పాత్ర అమోఘమని, అభినందించదగినదని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్‌కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం అన్నారు. సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాశీం హాజరై మాట్లాడారు. ప్రజాకవి జయరాజ్ మాట్లాడుతూ ప్రకృతిలో మమేకమై సైన్స్‌ను ప్రచారం చేస్తూ సమసమాజ నిర్మాణంలో ఎస్ఎస్ఎఫ్ భాగం కావడం గొప్పవిషయమన్నారు. విజ్ఞానదర్శిని వ్యవస్థాపకుడు రమేష్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలు దినదినం అభివృద్ధి చెందుతున్న తరుణంలో మూఢనమ్మకాలను పారదోలడంలో సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ తనవంతు కృషిని గుర్తుచేశారు. కార్యక్రమంలో జయ రవి, జయ గోపాల్, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వేదాంత మౌర్య, ద్రవిడ విజయ్, జర్నలిస్ట్ రాకేష్ మోహన్, వెంకటేష్, సత్యశోధక్, శివకళ్యాణి, ఎస్ఎస్ఎఫ్ జిల్లా నాయకులు అన్వేష్‌శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాలం చెల్లిన సోడా విక్రయం

ప్రశ్నించిన వినియోగదారుడిపై దాడికి యత్నం

వినియోగదారుడికి ఇచ్చిన కాలం చెల్లిన సోడా ఇదే.

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 16: కాలంచెల్లిన సోడా అమ్ముతుండగా.. ఇదేంటని ప్రశ్నించిన వినియోగదారుడిపై దాడికి యత్నంచారు. ఈ సంఘటన ఆదివారం శంషాబాద్ మండలం పెద్దషాపూర్‌తండా గ్రామ పరిధిలో జరిగింది. వినియోగదారుడు తెలిపిన వివరాల ప్రకారం పెద్దషాపూర్‌తండా చౌరస్తా వద్ద ఉన్న దుకాణానికి ఆదివారం ఓ వ్యక్తి వెళ్లి సోడా కావాలని కోరగా, కాలం చెల్లిన సోడా అందించాడు. దాన్ని చూడకుండా సదరు వ్యక్తి తాగేశాడు. ఆ తర్వాత సీసాపై ఉన్న తేదీ చూడగా ఈ నెల 4 వరకు మాత్రమే ఉంది. ఇదేమిటని నిర్వాహకుడిని ప్రశ్నిస్తే ఇలాగే ఉంటాయి. నువ్వు ముందు డబ్బులు చెల్లించు.. లేకపోతే ఇక్కడి నుంచి ఎలా వెళ్తావో చూస్తానని బెదిరించాడు. ఈ క్రమం లో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. బాధితుడు విషయాన్ని మీడియాకు తెలియజేయగా అక్కడికి వెళ్లిన మీడియా ప్రతినిధులపై సైతం నా వద్ద ఇలాగే ఉంటాయి. ఇదేకాదు. నా దగ్గర చాలా ఉన్నాయి. మీ ఇష్టం ఉంటే తాగండి. లేకపోతే మీఇష్టం అంటూ బెదిరింపులకు దిగాడు. దీంతో బాధితుడు దుకాణ నిర్వాహకుడిపై వినియోగదారుల కోర్టును ఆశ్రయిస్తానని తెలిపారు.

అనాథాశ్రమంలో విద్యార్థినులకు చేయూత

పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కవాడిగూడ, ఫిబ్రవరి 16: బీఆర్ఎస్ నగర నాయకుడు రవీందర్ కోక సహకారంతో భోలకపూర్ లోని రెయిన్ బో హోం అనాథాశ్రమంలో ఆదివారం విద్యార్థినులకు పండ్లు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఆశ్రమాల్లో ఉండే పిల్లలకు ప్రతిఒక్కరూ తమకు తోచిన విధంగా సహాయం అందించాలని బీఆర్ఎస్ నాయకులు గడ్డం ప్రవీణ్, ఆంజనేయులు అన్నారు. మనకు ఉన్నంతలో ఎదుటి వారికి తోడ్పాటును అందించడంలో అమితమైన ఆనందం ఉంటుందని వారు ఈ సందర్భంగా తెలిపారు. గత 17 సంవత్సరాలుగా రవీందర్ కోక అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చంద్రకాంత్, రాజేష్, వినయ్, నందు, మహమ్మద్, ఇస్మాయిల్, గౌస్, మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రం

ముషీరాబాద్, ఫిబ్రవరి 16: కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని లేబర్ కోడ్స్ రద్దు కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ అన్నారు. కేంద్రంపై కార్మికులు పోరాడి 29 కార్మిక చట్టాలను సాధించుకుంటే, మోడీ ప్రభుత్వం వాటిని రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ మార్చి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని ఆరోపించారు. ఆదివారం విద్యానగర్ మార్క్స్ భవవన్‌లో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల సీఐటీయూ ప్రథమ మహాసభలు అధ్యక్షురాలు ఎస్ఎల్ పద్మ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, ఎల్ఐసీ, డిఫెన్స్, బొగ్గు, భూగర్భ ఖనిజ సంపద కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆరోపించారు. సీఐటీయూ ఉపాధ్యక్షుడు హమేశ్ మాట్లాడుతూ కార్మిక వర్గం దేశ సంపదను సృష్టిస్తుంటే ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ప్రధాన కార్యదర్శి, వి.ప్రవీణ్, నల్లన్న, డి.లక్ష్మి, వీరమణి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ

ప్రజా హక్కుల న్యాయవాది గొర్రెపాటి మాధవరావు పుస్తకావిష్కరణ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 16: మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మానవ హక్కుల న్యాయవాది గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి, మానవ హక్క వేదిక తెలంగాణ అధ్యక్షుడు ఆత్రం భుజంగారావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, రైతు స్వరాజ్య వేదిక నాయకులు కన్నెగంటి రవి, మానవ హక్కుల వేదిక నేత జీవన్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రజా హక్కుల న్యాయవాది గొర్రెపాటి మాధవరావు పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవ హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన నేత గొర్రెపాటి మాధవరావు అని కొనియాడారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విశ్రాంత న్యాయమూర్తులు సుదర్శన్, భుజంగరావు, జీవన్‌కుమార్, గోవర్ధన్ తదితరులు

మహా రాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గుడివాడ వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 95/2023
బిట్వీన్ :
కునుకు సురేష్ కుమార్ వగైరా ...వాదులు
మరియు
కొల్లి సావిత్రమ్మ వగైరాలు ... ప్రతివాదులు
7వ ప్రతివాది అడ్రస్:
గంటా కృష్ణ ప్రసాద్, తండ్రి: రమేష్, హిందువు, వయస్సు: 41 సం॥లు, ప్లాట్ నెం.541, గరుడ చాముండేశ్వరి అపార్ట్‌మెంట్, యమునా బ్లాక్, వి.ఎన్.టి దగ్గర, అజామాబాద్, హైదరాబాద్-500020, తెలంగాణ రాష్ట్రం, సెల్ : 7661909765
పై నెంబరు గల దావాలో 7వ ప్రతివాదికి కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా సమన్లు అమలు జరుపుటకు కోర్టువారు ఉత్తర్వులు యిచ్చియున్నందున ఇందుమూలముగా తెలియజేయటమైనది. కావున తేది:20-02-2025వ తేది ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గానీ, మీ తరపున న్యాయవాది గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపవలెను. లేని పక్షమున పరోక్షమున తీర్మానము చేయబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 20-02-2025
గుడివాడ, తేది:15-02-2025
సం/- ఇట్లు: డి.వీరయ్య
అడ్వకేట్
గుడివాడ, కృష్ణాజిల్లా. సెల్: 9989809390